# సురేఖ - సోషలైట్

నిరంజన్ అమెరికా వెళ్లి చదువు కుంటానంటే అతని తల్లి మొదట అడ్డుచెప్పింది. కొడుకును కళ్ల ముందునుంచి అంతదూరం పంపి చదివించటానికి సహజమయిన మాతృప్రేమ అడ్డువచ్చినా వీడు అమెరికా పోయి ఏదొరసాన్నో కట్టు కొస్తాడేమో అన్నభయం ఎక్కువయింది.

నిరంజన్ పట్టుదల చూచి తల్లి తండ్రి కూడ పలుక్కొని యిటువంటి ప్రమాదం జరగటానికి వీలులేకుండా... ఆంధ్రదేశం అంతా గాలించి ఆఖరికి ఒక చక్కటి కలక్టర్‌గారి అమ్మాయితో నిరంజన్ వివాహం చేశారు. ఆ అమ్మాయి పేరే సురేఖ, పెళ్లి చేసినాక, నిరంజన్ అమెరికా ప్రయాణానికి తలిదండ్రుల అభ్యంతరంలేక పోయింది.

నిరంజన్ హార్‌వర్డ్ యూనివర్సిటీలో ఎం. బి. ఎ. రెండు సంవత్సరాలలో — 'ఎ' గ్రేడ్‌తో పాస్ అయ్యాడు. ఈలోపు సురేఖ క్వీన్ మేరీస్‌లో బి. ఎ. వరకు వెలుగ పెట్టింది. నిరంజన్ అమెరికా నుంచి చక్కా యింటికి వచ్చాడు.

నూతన దంపతులను—తల్లి—తండ్రి—అత్తామామలు— బంధువులు— మిత్రులు—ఆశీర్వదించి—తరువాత ఘనంగా వీడ్కోలు ఇచ్చి బొంబాయి పంపేరు.

నిరంజన్ బొంబాయి 'స్టైన్‌వేక్'కంపెనీలో జూనియర్ ఎగ్జిక్యూటివ్‌గాచేరాడు.నెలకి పన్నెండు ఎందల జీతం. నివసించటానికి చక్కని ఎయిర్ కండిషన్డ్ భవనము, నౌకరు , వంటవాడు—రిఫ్రిజిరేటర్. రేడియో-రికార్డర్—ఒక 'గ్రేట్ డేన్' కుక్క, ఫాల్కనర్—ఫోర్డ్ కారు... ఇవన్నీ చాలవట.....?

ఒక్కమాటలో చెప్పాలంటే నిరంజన్ — సురేఖ బొంబాయిలో చిలుక గోరువంకలలా హాయిగా కబుర్లు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారు.

సురేఖకి యింట్లో స్వయంగా చేయవలసిన పని ఏమీ లేని లేనప్పటికి భర్తకి ఫలహారం—భోజనం వగైరాలు అమర్చటం—టై కట్టడం యిత్యాది పనులు మాత్రం స్వయంగా చేస్తుంది.

నిరంజన్ ఆఫీసులో పనిచేసే మొత్తంకాలం రోజుకి ఆరుగంటలు. ఈకాలంలో స్టెనోదగ్గర లేనట్లయితే ఇంటికిఫోన్‌చేసి సురేఖతో కబుర్లు ప్రారంభిస్తాడు. ఎవరూ దగ్గరలో లేరనిభిస్తే ముద్దులు కూడ ఆ తీగలు గుండ సురేఖకి చేరుతుంటాయి. అతను ఫోనుచేసి తనని పిలువకపోతే సురేఖ అతన్ని రింగ్ చేస్తుంది.

ఒక నాడు నిరంజన్‌కి జనరల్ మేనేజర్ గ్రిగరీ నుంచి ఒక ఆహ్వానం వచ్చింది. గ్రిగరీ అమెరికా దేశస్థుడు. మిస్టర్ ఎండ్‌మిస్సెస్ గ్రిగరీలు, 'ఎట్ హోమ్') పార్టీని ఒకదానిని ఏర్పాటు చేశారు. దానికి కంపెనీలో ఉన్న ఉద్యోగుల నందరిని సతీసమేతంగా రావలసిందని ఆహ్వానాలు పంపేరు.

నిరంజన్ సురేఖకి ఆదినం పార్టీ విషయమై చెప్పాడు.సురేఖ బాగా చదువుకున్నప్పటికి పాశ్చాత్య పద్ధతులు ఆమెకు అట్టే తెలియవు. కాని తెలుసుకోవాలన్నకోరిక ఉండటం వలన పుస్తకాలు చదివి వారి సాంప్రదాయాలు తెలుసుకొనేది.

"ఎట్‌హోమ్" పార్టీలు ముఖ్యంగా పెద్ద పెద్ద కంపెనీల ఉద్యోగులు, ఇతర సంస్థ ఉద్యోగులు ఏర్పాటు చేస్తుంటారు. ఒకకంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులను, వారి సతీమణులను ఒకొరి కొకరికి పరిచయం చేయుటమే యీ రకమైన పార్టీల ఉద్దేశం.

పార్టీ రాత్రి ఎనిమిది గంటలకి ఏర్పాటు చెయ్యబడింది. కంపెనీలో పని చేస్తున్నవారిలో చాలమంది అమెరికన్లు. అందరు చక్కగా అలంకరించుకొని సతీసమేతంగా గ్రిగరీ యింటికి కార్లలో వస్తున్నారు.

నిరంజన్ స్టయిలిష్ ఇంగ్లీషు గేబర్డీన్ సూట్ వేసుకున్నాడు. స్వీస్‌టై కట్టుకున్నాడు. ఫెల్ట్ హేట్ కూడ సూట్‌కి సరిపోయే రంగుది పెట్టుకున్నాడు. సురేఖ చక్కగాఅలంకరించుకుంది. భర్త అమెరికాలో తెచ్చిన వెనీస్ సిల్కు చీరె—దానికి సరిపోయిన ఇంగ్లీషిడే ఎండ్ నైట్ జాకెట్ వేసుకుంది.ఇద్దరూ కారులో ఎక్కి గ్రిగరీ యింటికి చేరుకున్నారు.

పార్టీకి ఏర్పాటులు చాల ఆడంబరంగా చెయ్యబడ్డాయి. అప్పటికే చాలమంది ఉద్యోగులు—వారి భార్యలు వచ్చేరు—మిస్టర్ ఎండ్ మిసెస్ గ్రిగరీలు గేట్ దగ్గర నిలబడి వచ్చిన అతిథులకు స్వాగతం ఇస్తూ వారిని ఇతరులకు పరిచయం చేస్తున్నారు.

చల్లనివెన్నెల క్రింద—మంచి పరిమళముగల పూలతోటలో బల్లలు—కుర్చీలు పార్టీకనివేశారు. ఒకమూలనుంచి "జాజె—కేలిప్సో—స్పేనిష్—హవాయిన్—రాక్‌ఎన్‌రోల్—ఇటాలియన్—లేటిన్ అమెరికన్"వరుసలలో పాటలు రికార్డర్ నుంచి శ్రావ్యంగా వినిపిస్తున్నాయి.


అక్కడికి వచ్చిన వారిలో పురుషులందరూ సూట్లు వేసుకొని 'టై'లు ధరించారు. స్త్రీలు మాత్రం కొందరు పాశ్చాత్యపద్ధతిలోను—మరి కొందరు హిందూ పద్ధతులలోను అలంకరించుకున్నారు.

సురేఖకు ఇలాంటి పాశ్చాత్యులపార్టీకి రావటం ఇదే మొదటిసారి. అది కనిపెట్టే మిసెస్ గ్రెగరీ ఆమెలోని బిడియం పోగొట్టడానికి సురేఖతో మాటలులోనికి దిగింది. సురేఖ చక్కగా ఇంగ్లీష్ మాట్లాడగలదు. మిసెస్ గ్రిగరీ కూడ ఆమె అంతచక్కగా యింగ్లీషు మాట్లాడుతున్నందుకు అభినందించింది. సురేఖ మాట్లాడుతున్నంతసేపు మిసెస్ గ్రిగరీ అలంకరణ వైపు రెప్పవాల్చకుండా చూస్తుంది.

మిసెస్ గ్రిగరీవయస్సు ఎంత ఉంటుందో సురేఖ పోల్చలేకపోయింది. ఆమె శరీరంలోని ప్రతి వంపు అందాన్ని వెదజల్లుతుంది. ఆమె చక్కటి 'చాక్‌లెట్‌ను'రంగు గేబర్డీన్ లేడీసూట్‌ధరించింది.

సురేఖకి ఆ సూట్ చాలఅందంగా కనిపించింది.

**బెహరా భాస్కరరావు**




"ఆ సూట్ ఎంత బాగుంది.....! నిజానికి మిసెస్ గ్రెగరీలోని అందానికి ఆ సూటే కారణం" అని అనుకొంది. ఆ సూట్ చూస్తున్న కొలది సురేఖకు అలాంటిది కుట్టించుకోవాలన్న కోర్కె ఎక్కువవుతుంది. కాని తను ఎప్పుడు పాశ్చాత్యుల దుస్తులు ధరించలేదు. తన భర్త మాత్రం బొంబాయికి వచ్చిన క్రొత్తలో తనని పాశ్చాత్య దుస్తులు వేసుకోమని సలహా ఇచ్చి వాటిని కొనడానికి సిద్ధం అయ్యేడు. సురేఖకి కాస్త సిగ్గు వేసింది. అందుకని 'నిరంజన్'ని ఆ దుస్తులు కొనవద్దంది.

కాని యీ దినం మిసెస్ గ్రెగరీదుస్తులు చూశాక సురేఖకి పాశ్చాత్యదుస్తులమీద మోజు కలిగింది. తను నిరంజనుని తప్పక ఇలాంటి సూట్ కొనమని అడగాలనుకుంది.

రావలసిన అతిధులందరూ వచ్చేశారు. ఇక పార్టీ ప్రారంభంకానున్నది. అందరూ బల్ల ముందు కుర్చీలలో కూర్చుంటున్నారు.

నిరంజన్, సురేఖని కూర్చోటానికి తీసుకురావటానికి ఆమెదగ్గరికి వెళ్ళాడు. ఎవరు ప్రక్క లేకపోవటం చూచి "డార్లింగ్....మీరు మిసెస్ గ్రెగరీ వేసుకున్న లేసుసూట్ చూశారా? చాల చక్కగా వుంది. నాకు అలాంటిది.....' అని చెప్తుండగా ఆమె కోరిక నిరంజన్ తెలుసుకొని "నేను మొదటచెప్తే విన్నావు.....? అసలు ప్రపంచంలోని అందం అంతా పాశ్చాత్యుల దుస్తులలోనే ఉంది. అలాంటి సూట్ తప్పకకొందాం. అన్నాడు నిరంజన్. ఆమె సంతోషానికి పట్టపగ్గాలు లేవు.

పార్టీ సక్రమంగా ముగిసింది. వచ్చిన గెస్ట్సు 'హోస్ట్—హోస్టెస్' లకు 'థాంక్స్' చెప్పి ఇళ్లకు బయలు దేరారు.

ఆ మరునాడు సురేఖ ఇంకోసారి మిసెస్ గ్రెగరీ వేసుకున్న సూట్‌గురించి నిరంజన్‌కి జ్ఞాపకం చేసింది. నిరంజన్‌కూడ అలాంటి సూట్ సురేఖ వేసుకుంటే చాల అందంగా ఉంటుంది అని అనుకున్నాడు.

ఆ రోజుసాయంకాలం నిరంజన్—సురేఖ కారులో బయలుదేరి బొంబాయిలోని ఒకపెద్ద బట్టలషాపుకి వెళ్ళి లేడీస్ డ్రెస్‌లు చూపించమన్నారు. అక్కడఉన్న సేల్స్‌గర్ల్ వారికిరకరకాల బట్టలు చూపించింది. కాని సురేఖకు తనుచూచి సూట్‌వంటిది ఒక్కటికూడా అందులో కనిపించలేదు. అందుకని మొగతా షాపులలోనికి కూడా వెళ్ళారు. కాని ఎక్కడా మిసెస్ గ్రెగరీవేసుకొన్న సూట్‌వంటిది దొరకలేదు. ఆఖరికి ఒకపెద్ద డిపార్టుమెంటు స్టోరులోకి వెళ్ళి,దాని గురించి భోగట్టాలు చేశారు. అక్కడ ఉన్న సేల్స్‌గర్ల్ కూడ సురేఖ చెప్పినరకంసూట్ ఇవ్వలేకపోయింది. అక్కడే దగ్గరిలో ఉన్న మేనేజర్‌దగ్గరికి వాళ్ళని పంపించింది. అతనుకూడ సురేఖ సూట్ గురించి చేసినవర్ణన అంతా విని ఆఖరికి అలాంటిసూట్ ఇండియాలో దొరకదని చెప్పాడు. పైగా అది చాల పాతఫేషన్ అని క్రొత్త ఫేషన్‌ని అంతకన్న మంచివి వున్నాయని చెప్పి ఇంకో సేల్స్ వుమెన్ దగ్గరికి వాళ్ళని పట్టుకెళ్ళాడు. ఈమె కాస్త వయస్సుమళ్ళినది. సురేఖ చెప్పిందంతా విని ఏమి తంకెక్కలేదని చెప్పింది. నిరంజన్‌లోని ఓర్పు

సహాయం కావటం ప్రారంభించింది. ఒక కాగితం పెన్సిల్ తీసికొని మిసెస్ గ్రిగరీ వేసుకొన్న సూట్ బొమ్మనిగీచి దానిని ఆమెకి చూపించి బోధపరిచి అలాంటిసూట్ కావాలన్నాడు.

"అబ్బే అలాంటి సూట్ ఎవరూ తయారు చెయ్యలేరు" అంది ఆవిడ.

"ఎందుకు తయారు చెయ్యలేరు..? చేత కాకపోతే సరి" అన్నాడు నిరంజన్ కాస్త చిరాకుగా.

"చేతనైతే నువ్వు తయారు చెయ్యవచ్చు" అంది. ఆసేల్స్‌వుమెన్ కాస్త ముఖం చిట్లిస్తూ.

"ఎందుకు తయారు చెయ్యలేను: ?ఈ సూట్ నేనే తయారు చేస్తాను" అన్నాడు పట్టుదలతో నిరంజన్.

ఈవాదులాట మేనేజర్ విని నిరంజన్—సురేఖల కష్ట మార్పన చెప్పి కాస్త చల్లపరిచి పంపేశాడు.

సురేఖ అలాంటిసూట్ దొరకనందుకు కాస్త విచారంగా ఉంది. నిరంజన్ ఆమెని కాస్తసంబాళించాడు. ఆరకం సూట్ తనేస్వయంగా కుట్టి సురేఖకు ప్రెజెంట్ చేస్తానన్నాడు. సురేఖ మొదట కాస్త ఆశ్చర్యపోయింది. ఆయనకి షర్ట్‌కిగుండీలు కుట్టుకోవటం చేతకాదుకదా మరి అలాంటాయన ఆసూట్ ఎలా కుట్ట గలడా అని ఆమె అనుమానం.


కొన్నిరోజుల తరువాత నిరంజన్ పట్టుదల అదీ చూచి ఆమెకి అతనన్న మాటలో నమ్మకం కుదిరింది. నిరంజన్ రోజూ ఆఫీసుపని ముగియగానే ఒక పెద్ద టైలరింగ్ ఇనిస్టిట్యూట్‌కివెళ్ళి కుట్టుపని కత్తిరింపు నేర్చుకుంటున్నాడు. ఇలా ఒక పదివారాలు గడిచాయి. కత్తిరింపు—కుట్టు పూర్తిగా నేర్చుకున్నాక ఒకనాడు నిరంజన్ తను సురేఖకు కుట్టబోయే సూట్‌కి కావలసిన అయిదు గజాల చాక్‌లెట్‌కలర్ గేబర్డిన్‌కొన్నాడు.

అంత పట్టుదలతో ఉన్నతనిని సురేఖ నిరుత్సాహపరచటానికి ఇష పడలేదు. ఆరోజు నిరంజన్ చాల సంతోషంగా ఇంటికి వచ్చి సురేఖను పిలిచాడు. ఆమె భర్త చెయ్యబోతున్న పనికి కాస్త నవ్వుకుంటూ అతని ముందరకి వచ్చింది.

"సురేఖా.. ఇవ్వాళనుంచి నీకుకావలసినసూట్‌ని కుట్టడం ప్రారంభిస్తాను. ఇప్పుడు కొలతలు తీసికోవాలి" అన్నాడు నిరంజన్. ఆమె కొలతలు తీసుకుంటున్నంతసేపు ఆశ్చర్యంతో అతనివంక చూచింది. నిరంజన్ కొలతలు ఒక కాగితంపై వ్రాసి, సరిగ్గా కొలతల ప్రకారం సూట్ గుడ్డని చక్కగా కత్తిరించాడు. ఒక వారం రోజులలో ఇలా కత్తిరించిన దానిని కాస్త చేతి కుట్టుతో అతుకులు వేసి సూట్ ఆకారాన్ని రఫ్‌గా తయారు చేసి సురేఖను పిలిచాడు. సురేఖ దరహాసవదనంతో మందగమనంతో వచ్చింది. భర్త చేస్తున్న పని చూస్తుంటే ఆమెకినవ్వు—ఆశ్చర్యం రెండూ కలిగాయి. తను అతనికి సహాయం చేస్తానంటే అసలు ఆమె ముట్టుకుంటే పనిచెడిపోతుందని ఘట్టిగా చెప్పేడు.

నిరంజన్ సగర్వంగా తను ఆవిధంగా కుట్టినసూట్‌ని సురేఖచేతాడిగించి కొలతలు అవి సరిగ్గా ఉన్నాయో లేవో చూచి చెయ్య వలసిన చోట చిన్నచిన్న మార్పులు చేశాడు. ఆమెవైపుకి తిరిగి—

"సురేఖా ఈ సూట్ చాల చక్కగా ఉంది. కత్తిరింపు అవీ బాగా కుదిరింది. ఇకదీనిని మిషన్ మీద కుట్టాలి. సూట్ చక్కగా ఉండాలంటే



# దిశాంత రేఖలు —దినాంత రేఖలు

—వై. సావిత్రి.



ప్రతి ఒక్క కుట్టు కరెక్ట్‌గా ఉండాలి.అసలు సూట్ పూర్తి అయినాక దానిని చూస్తే నీకే తెలుస్తుందిగా'' అన్నాడు.

భర్త సాధించిన యీ కార్యం సురేఖని విస్మయంతో ముంచేసింది. విజయగర్వంతో ఆమె ముఖం చిరునవ్వుతో నిండి పోయింది.

నిరంజన్ ఆసూట్‌ను జాగ్రత్తగా బల్లపై పెట్టాడు.'' సురేఖా.! నివ్వొక సహాయంచేయాలి అన్నాడు అతను—ఆనందంతో నిండి పోయిన ఆమె వదనం వంక చూస్తూ. ఆమె ముఖం మునుపటి కన్నా పుష్టిగా అతనికి కనిపించింది· బుగ్గలు కాస్త పెరిగినట్టున్నాయి అనిపించింది. బహుశా యిదంత సంతోషం వల్ల అనుకున్నాడు.

సురేఖ అతను తనను సహాయం కోరేసరికి ఆశ్చర్య పోయింది. "ఏం చెయ్యాలో చెప్పండి" అంది కాస్త సిగ్గుతో.

"మరేం లేదు. ఈసూట్ అనుకున్న ప్రకారం తయారు చేయగల్గుతున్నాను. నాకు బట్టలు కుట్టడంలో పెద్ద అనుభవం లేదు. ఈ సూట్‌ని చాల జాగ్రత్తగా కుట్టాలి. ప్రతికుట్టు సరిగ్గా ఉండాలి. అందుకని కనీసం ఇది పూర్తి అయ్యేసరికి మూడు నెలలు పట్టవచ్చు. ఈ లోపు నీవు నీ బరువును చాల జాగ్రత్తగా కాపాడు కోవాలి. ఒక్క అంగుళం లావుగాని, సన్నంగాని అయ్యావంటే యీసూట్‌పని అంతా పూర్తిగా పాడై పోతుంది'' అన్నాడు.

సురేఖ కాసేపువరకు తెల్లముఖం వేసె నిరంజన్ వంక చూసింది. అతను ఆ చూపుకి ఆశ్చర్య పోయాడు. ఈ సారి ఒక్కసారి పెద్దగా సురేఖ నవ్వు ప్రారంభించింది. నిరంజన్‌కి దగ్గరగా వెళ్లి అతనిమెడచుట్టూ తన చేతులు వేసి అతని ఒడిలో వాలి పోయింది. తరువాత సంతోషంగా గెంతులువేసుకొని గదిలోనికి వెళ్లి ఒక ఉత్తరాన్ని తెచ్చి నిరంజన్‌మీద విసిరేసి మళ్లీవెళ్లిపోయింది.

నిరంజన్‌కి ఏమీ అర్థంకాలేదు. ఇంత కష్టపడి తను సూట్ తయారు చేస్తుంటే అమెకి నవ్వులాటగా ఉంది. అసలు ఆడవాళ్లకి సున్నితమయిన శరీరం ఉందిగాని హృదయం మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధమయినది అనుకున్నాడు.

తరువాత సురేఖ తనపై విసరేసిన ఉత్తరం తీసేడు. ఆ ఉత్తరం సురేఖ పేరున వచ్చింది. నిరంజన్ తల్లి వ్రాసింది. అదే కవరులో ఆమె కొడుకుపేర వ్రాసిన ఇంకో ఉత్తరంకూడా ఉంది. దానిని నిరంజన్ తీసికొని చదవటం మొదలెట్టాడు.

"చిరంజీవి కుమారుడికి......" వగైరా.... వగైరా...... తరువాత అసలు విషయానికి వచ్చాడు.

తన తల్లి, తండ్రి,—అత్త—మామలు ఒక వారంలో బొంబాయి వచ్చి నెలతప్పిన సురేఖను స్వగ్రామం పట్టు కెళ్లనున్నారట. ఈ విషయమే ఆ ఉత్తరంలో ఉంది.

నిరంజన్ యీ సంగతి తెలుసుకున్నాక ఏం చెయ్యాలో తోచలేదు. కత్తిరించి సగం కుట్టిన గేబర్డీన్ బట్టని, కుట్టు పరికరాల్ని, మిగతా చెత్తని ఒక మూల పారేశాడు.

గదివైపు వెళ్లి,మంచంపై సిగ్గుతో ముసుగు తన్ని పడుకున్న సురేఖని యిన్నాళ్ళ యీ విషయం తన దగ్గర దాచినందుకు గాను గట్టిగా చెవి మెలివేశాడు.

